విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కేంద్రంతో కుమ్మక్కై ప్రజలపై భారాలు

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఫ్యాప్టో సభ కరపత్రం విడుదలలో ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర-కంకిపాడు : 2019 ఎన్నికలకు ముందు ప్రతి జనవరిలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు సీపీఎస్ రద్దు చేస్తామని, సకాలంలో డీఏలు, మెరుగైన పీఆర్సీ ఇస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయులతో స్నేహపూరితంగా ఉంటామని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని, వాటిని పరిష్కరించకపోగా కొత్త సమస్యలు సృష్టిస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్ మండిపడ్డారు. మండల కేంద్రమైన కంకిపాడు జిల్లా పరిషత్ స్కూల్ వద్ద శుక్రవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 2న ఫ్యాప్టో ఆధ్వర్యంలో మచిలీపట్నంలో జరిగే సభలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజాస్వామ్య పద్ధతితో పోరాటాలు చేయడానికి కూడా అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటర్ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరి వీడాలని, పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీవో నెంబరు 117ను రద్దు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, సీపీఎస్ ను రద్దు చేయాలని, పదోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని, పీఆర్సీ ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని, చట్టబద్ధమైన 12వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జీబీకే సుధారాణి, నాయకులు బీఎస్ఎన్ మల్లేశ్వరరావు, మత్తి హరిగోపాల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు నిర్మాణం చట్ట వ్యతిరేకం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్.

విశాలాంధ్ర-కృత్తివెన్ను : ఎస్సీ కాలనీకి ఆనుకుని ప్రమాద భరితంగా చేపల చెరువు తవ్వుతుంటే స్థానిక రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా సీతనపల్లి ఎస్సీ కాలనీవాసులు గ్రామానికి అనుకుని ప్రమాద భరితంగా చేపల చెరువు నిర్మిస్తున్నారని జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు . దీంతో బాధితులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసి తమ గోడు వెలబుచ్చుకున్నారు. స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ శుక్రవారం గ్రామంలో పర్యటించారు. చెరువు నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీ అనే కాకుండా ఎటువంటి నివాస గ్రామాలకు ఆనుకుని చెరువులను నిర్మించకూడదని చట్టాలు చెబుతున్నాయన్నారు. ఇక్కడ జరుగుతున్న చెరువు నిర్మాణం పనులు పూర్తిగా పూర్తిగా చట్ట వ్యతిరేకమైనవని వీటిని తక్షణం నిలిపివేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. అలాగే కాలనీలో ఇళ్ళ పై నుండి 33 బై 11 కేవీ హై టెన్షన్ విద్యుత్తు వైర్లు ఏర్పాటు చేశారని వీటిని అధికారులు ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. ప్రమాద భరితంగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లను అధికారులు తక్షణం తొలగించాలని ఆదేశించారు. చైర్మన్ వెంట స్థానిక తహసిల్దార్ వి రామకోటేశ్వరరావు. ఎస్సై గణేష్ కుమార్ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : బీసీ సంక్షేమ సంఘన్ని మరింత బలోపేతం చేసి బీసీల సమస్యలపై పోరాడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ తెలిపారు.. కార్పోరేట్ విద్య సంస్థల్లో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని వాటిపై కూడ బీసీ సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాశం చంద్రశేఖర్ నాని నియమితులయ్యారు.. ఈ సందర్భంగా ఒన్ టౌన్ కే.ఎల్.రావ్ పార్క్ సమీపంలోని దోభిఖాన వద్ద ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగ నిర్వహించారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ అయనకు నియామక పత్రాన్ని అందచేసి సత్కరించారు..అనంతరం బోను నరేష్ మాట్లాడుతు బీసీ సంక్షేమ సంఘం కోసం నాని కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. బీసీల సమస్యల పరిష్కారానికి మరిన్ని పోరాటాలు చేయాలనీ అయన సూచించారు. రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో విజయవాడలో త్వరలో భారీ సభ పెట్టనున్నట్లు చెప్పారు. అనంతరం యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన పాశం చంద్ర శేఖర్ నాని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.అర్.కృష్ణయ్య స్పూర్తితో బీసీల సమస్యలపై పోరాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.కృష్ణయ్య ఆదేశానుసారం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలూ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు రాయుడు రాకేష్,, సంఘం నేతలు అయిత కిశోర్,, కిరణ్,,యుగంధర్, బర్ల సీత రత్నం,, దేరంగుల రమణ,,మెండే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-విజయవాడ : వైసీపీ ప్రభుత్వం అమలు చేయబోతున్న విద్యుత్ సంస్కరణలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య పిలుపునిచ్చారు. సీపీఐ పెనమలూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గంగూరు విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బాలస్వామి అధ్యక్షత జరిగిన ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టి తాతయ్య, పెనమలూరు నియోజకవర్గం సమితి కార్యదర్శి మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై ప్రజలపై విద్యుత్ ట్రూ అప్ చార్జీల భారాలను మోపటం సరికాదన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు కొసం ఒక్కోమీటర్ రూ. 7000 అదనపు భారం పడుతుందని, అదనపు రేటుతో రూ.13 వేలకు షిరిడి సాయి ఎలక్ట్రికల్స్‌కు స్మార్ట్ మీటర్లు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని, దీని ఫలితంగా ప్రతి నెలకు కస్టమర్‌కు భారం పడుతూ, పది సంవత్సరాలపాటు వసూళ్లు చేయటానికి పూనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలను ప్రజలందరూ త్రిప్పి కొట్టాలన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచే విధానాన్ని ఉపసంహరించుకోకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాటాలు సాగిస్తామని మెచ్చరించారు. ఈ కార్యక్రమంల పెనమలూరు నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు వి. బుజ్జి, ఏ వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, తాడిగడప ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి రవి,నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సంస్కరణ వ్యతిరేకించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పేద ప్రజలకు పెనుభారమైన విద్యుత్తు భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడిఈ విద్యుత్తు ఆఫీసులో వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు పెనుబారమైన విద్యుత్తు సంస్కరణలను వెంటనే విరమించుకోవాలని కోరుతూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగి జగన్ ప్రభుత్వం ప్రతినెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచడానికి తయారవుతోందని అన్నారు. ఈనెల బిల్లులో 10 సంవత్సరాలు వాడిన విద్యుత్‌కి ఆనాడే బిల్లులు కట్టిన సందర్భంగా తిరిగి యూనిట్‌కి 80 పైసలు చొప్పున మరలా ఈ ప్రభుత్వం ప్రజలపై వారాలు వేసిందని ప్రజలపై వేసిన అదనపు భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను ప్రజలపై మోపిన సందర్భంగా ప్రజలకు 10 సంవత్సరాలు దూరమైందని, వైయస్సార్ పార్టీ కూడా అదేగతి పడుతుందని ఆయన అన్నారు. మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యుత్‌కి బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్‌చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా అనేక పేర్లతో జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపే భారాలకు వ్యతిరేకంగా మరో బషీర్బాగ్ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో రూ.25 వేల కోట్లు ప్రజలపై భారాలు వేసిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం అదనపు అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వ షరతులకు ఆమోదించి ప్రజలపై, రైతులపై సబ్సిడీ లేని కరెంటు ఇస్తూ మరింత భారం భారం మోపే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ నాయకులు వై ఈశ్వరరావు, సీపీఐ మహిళా నాయకురాలు ఒడుగు రత్నకుమారి, మోదుమూడి నాగరాజు, సీపీఎం కమిటీ సభ్యులు సీహెచ్ జయరావు, ఎండీ యూనస్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ ఏడుకొండలు, ఐద్వా పట్టణ నాయకులు కే సుజాత, బి భవాని, డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు డిమాండ్ చేశారు. సర్‌చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ వామపక్ష

పార్టీల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ గతంలో చెల్లించిన బిల్లులపై సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల వద్ద నుండి కోట్ల రూపాయల దండుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల లో ప్రజలపై సర్ చార్జీల పేరుతో రూ 25 వేల కోట్లు భారం మోపిందని తెలిపారు. వినియోగదారులు వాడే విద్యుత్ చార్జీలో యూనిట్కు 80 పైసలు చొప్పున పెంచి పేదల నుండి భారీ మొత్తాన్ని వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమనుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు మల్లు పెద్ది బోసు, పెనుమత్స ప్రభాకర్ రావు, లంక నాగమల్లి, సిద్ధబత్తుల వాసు, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు, బండారు కోటేశ్వరరావు, వాళ్ల సాంబశివరావు, పల్లె సుబ్బారావు, ఘంటసాల ధర్మరాజు, వెంకటేశ్వరరావు, కలపాల దావీదు బళ్ళ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలతో తీసుకొచ్చిన విద్యుత్ విధానాలతో సామాన్య ప్రజలపై పెనుభారం మోపారని సీపీఐ పామర్రు

నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు ఆరోపించారు. మొవ్వ మండలం కాజ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ చార్జీల పెంపుదలకు నిరసనగా శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ట్రూఅఫ్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ సవరణ చట్టాలను ఉపసంహరించుకోవాలని నినాదాలు చేస్తూ కాజ గ్రామంలో ప్రధాన పురవీధుల నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తరపున మండల శాఖ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సీనియర్ నేత, జిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోదాటి నారాయణరావు, శాఖా కార్యదర్శులు బోరుకాటి నరసింహరాజు (కోసూరు), నందం వెంకటేశ్వరరావు (కాజ), పామర్రు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, సీపీఐ సభ్యులు దగాని బుజ్జి, మేల్ రాజు, బల్ల సుబ్బారావు, చేనేత కార్మికులు చిరందాసు సత్యనారాయణ, కోదాటి వెంకటేశ్వరరావు, కొర్నిపాటి శ్రీనివాసరావు, నందం నరసింహారావు, సీపీఎం మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం, నాయకులు మద్దులు బసవరావు, ఆర్ మనోహర్ రెడ్డి, ఉప్పలపు వెంకటాద్రి, బత్తిన రామచంద్రరావు, కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాస్ రావు వడ్డే వెంకటేశ్వరరావు, దగాని రాయప్ప తదితరులు పాల్గొన్నారు

గన్నవరంలో...

విద్యుత్ సంస్కరణలు పేదవారికా... కార్పొరేట్ సంస్థలకా? అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరవు ప్రశ్నించారు. గన్నవారం సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఈ వెంకటరాజుకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఉమామహేశ్వరవు మాట్లాడుతూ అదనపు రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించారని అన్నారు. సంస్కరణలతో సబ్సిడీ అందుతున్న రైతులు పేద ప్రజలు అందకుండా పోతాయని అన్నారు. అసలే గిట్టుబాటు ధరలేక కుంగుపోతున్న రైతులు విద్యుత్ చార్జీలు పెంచటంతో పెనుబారులు మోయాల్సివస్తోందన్నారు. రైతులకు ఉచిత రాయితీ విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల నడ్డివిరిచే విద్యుత్ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ సర్దుబాటు చార్జీలు పేరుతో రూ.6 వేలు ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్రజోషి, శనగల సుబ్బారెడ్డి, గొంది శోభనాచాలపతిరరావు, బండారు లక్ష్మయ్య, కట్టవరపు విజయారావు, వెంగళ్ల శివయ్య, రంగారావు, మోహనరావు, తాటి కృష్ణ, సిహెచ్ భవాని ప్రసాద్, అశోక్ కుమార్ సురమ్మ, సీపీఎం నాయకులు మిరప నాగేశ్వరరావు, మాదిరెడ్డి చిన్న, ఉదయ్, సర్దార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బాపులపాడులో...

బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో శుక్రవారం వామపక్షాల, ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్రె లెనిన్, మాదు భోగేశ్వరరావు, సీపీఐ నాయకుడు నువ్వుల జయరాజు తదితరులు పాల్గొన్నారు

గుడివాడలో....

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యుత్ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గుడివాడ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు ఆర్‌సిపిరెడ్డిలు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవడం, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు వసూళ్లను నిలిపి వేయకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి లక్ష్మణరావు, రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణరెడ్డి, ఐద్వా కార్యదర్శి రజిని, వామపక్ష పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలలో కల్తీ పాలు-భయాందోళనలో గర్భిణీలు

విశాలాంధ్ర-ఏ కొండూరు : అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలలు నుండి ఏడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పౌష్టికాహారంగా అందజేస్తున్న పాలు కల్తీగా మారాయని పలువురు బాలింతలు గర్భిణీ స్త్రీలు ఆరోపిస్తున్నారు. ఈ పాలు పాల ప్యాకెట్లనుండి గిన్నెలో పోసే సమయంలో బంకగా మారి పోతున్నాయని మరికొన్ని ప్యాకెట్లు కాగ బెట్టిన తరువాత విరిగిపోతున్నాయని ఇలాంటి పాలను తాగితే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు లేనిపోని ఆరోగ్య సమస్యలు రావచ్చని అంటున్నారు విజయ కంపెనీకి చెందిన పాల ప్యాకెట్లు అవుతున్నాయో తెలియడం లేదని అధికారులు పౌష్టిక ఆహారంగా అందించే పాలను స్వచ్ఛమైన విగా ఉండేల చర్యలు తీసుకోవాలని అంటున్నారు మండలంలోని చైతన్య నగర్ తండా కీ చెందిన బాణావత్ సింధు అనే బాలింత శుక్రవారం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి తనకు రావాల్సిన పౌష్టికాహారంలో భాగంగా పాల ప్యాకెట్ను కూడా తెచ్చుకుంది ఇంటికి వచ్చిన తర్వాత ఆ ప్యాకెట్లను చింపి గిన్నెలో పోయడానికి ప్రయత్నించగా ఆ పాలు బంకలా జిగురులా ఉండడం తో ఈ విషయం వ్ లుగులోకి వచ్చింది ఈ విషయాన్ని తెలుసుకున్న గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా అయ్యే పాలను తాగడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు ఇకనైనా అంగన్వాడికి కేంద్రాలకు సరఫరా చేసే పాల ప్యాకెట్లు నాణ్యమైన వి లా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రికార్డులను పరిశీలించిన జిల్లా అధికారి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలం లోని వెంట్రప్రగడ, యలమర్రు, పెదపారుపూడి గ్రామాలలో పశు వైద్య శాలలలోని రికార్డులను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, జగనన్న సురక్ష మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ ఎస్ ఏ దివాకర్ శుక్రవారం రికార్డులను, నమోదు చేసిన కేసులను పరిశీలించారు. అనంతరం పెదపారుపూడి పశు వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు గురక వ్యాధి సోకకుండా గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి, చిటుక వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే వైయస్సార్ పశు బీమా పథకంలో తెలుపు రేషన్ కార్డు ఉన్న పశుపోషకులు రూ. 500లు, మిగిలిన పశు పోషకులు రూ.వెయి చెల్లించి మూడు సంవత్సరముల వరకు బీమా పథకం వర్తింప చేసుకోవచ్చని అన్నారు. ప్రాణ నష్టం జరిగితే ఒక్కొక్క పశువుకు రూ.30, వేలు ప్రభుత్వం బీమాగా పశుపోషకులకు అందిస్తుందని అన్నారు. పశువులకు పచ్చ మేత కోసం పశుగ్రాస విత్తనాలు రైతు భరోసా కేంద్రం ద్వారా పొందవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి డాక్టర్ జయంత్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జులై 1వ తేదీన జిల్లాలోని 38 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు జరుగుతాయన్నారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకం లబ్ధిపొందని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చన్నారు. శిబిరం జరిగే రోజున వలంటీర్లు వారి పరిధిలోని పౌరులందరినీ వారికి సంబంధించిన పత్రాలతో శిబిరానికి తీసుకుని వస్తాం న్నారు. శిబిరంలో రిజిస్ట్రేషన్ డెస్క్ వద్ద టోకెన్ నెంబర్ చూపాల్సి ఉంటుందన్నారు. మండల, మున్సిపల్ స్థాయి అధికారులు పౌరులు శిబిరానికి రాకమునుపే అన్ని పత్రాలు అభ్యర్ధనలను అర్హత మేరకు ఆమోదించాల న్నారు. మండల లేదా మునిసిపల్ బృందం ద్వారా ఆమోదింపబడిన ధ్రువ పత్రాలు అదే రోజు పౌరులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

పెనుగంచిప్రోలు నుండి కనక దుర్గమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం సారె

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు నుండి శుక్రవారం ఉదయం మహిళా భక్తులు విజయవాడ లోని కనక దుర్గ మ్మ అమ్మ వారికి,సత్తెమ్మ తల్లి అ మ్మ వార్లకు ఆషాడ మాసం సారెతీసుకుని కనక దుర్గ మ్మ ఆలయం లో తెలుగు మహిళా సంఘం వారు సూరి,మాదల. వనజ ఆధ్వర్యంలో సారెను అందజేశారు. ఈ కార్యక్రమంలోమహిళా భక్తులు పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ, ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)

ఘంటశాల శాఖ, ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా, ఫోన్ : 08671 - 254422 సెల్: 9121385550

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ దిగువ కనబరచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు గడువు తీరిననూ ఇంకనూ తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులు ది.27-07-2023వ తేది గురువారం లోపు నగలు విడిపించుకోవలయును. లేనిచో వారి బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలు అనుసరించి ది.27.07.2023 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు బ్యాంకు ఆవరణంలో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

షరతులు :- 1. నోటీసులు చేరనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవయును. 2. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారి భరించవలెయును. 3. ఈ వేలంలో పాల్గొనువారు బ్యాంకు నిబంధనలు ప్రకారం ఆధార్/ఓటరు/పాన్ కార్డులతో పాటు వచ్చి వేలం తేది మధ్యాహ్నం 3గంటల లోపు పేర్లను నమోదు చేసుకుని ధరావత్తు సొమ్ము రూ.10 వేలు చెల్లించవలయును. 4. వేలం పొందిన వారు మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి నగదు స్వాధీనం చేసుకోవలయును. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 5. ఎటువంటి కారణములు తెలుపకయే వేలం వాయిదా వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా/పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వ హక్కులు కలవు.

వ. నెం	అకౌంటు నెం.	అప్పుదారుని పేరు మరియు తండ్రి, భర్త చిరునామా	నగలు బరువు గ్రాములలో	తీసుకొన్న అప్పు రూపాయిలలో
1	50053348693	పంకాయలపాటి విమల భర్త ప్రసాద్, ఘంటశాల పోస్టు & మండలం కృష్ణాజిల్లా-521133	57.40	1,53,000/-

సం/- బ్రాంచి మేనేజరు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు - ఘంటశాల

గన్నవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ రేటు తక్కువ : డీఐజీ అశోక్ కుమార్

విశాలాంధ్ర. గన్నవరం : సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం గన్నవరం పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాల యాన్ని ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, ఎస్పీ జాషువా సందర్శించారు. ఈ సందర్భంగా డిఐజి అశోక్‌కుమార్ మాట్లాడుతూ గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో మేజర్ క్రైమ్ ఏమీ లేవని తెలిపారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి మర్డర్స్ చేయడం అసాంఘిక కార్యకాలాలకు పాల్పడటం తప్ప స్వతహాగా గన్నవరం క్రైమ్ రేట్ తక్కువేఅన్నారు. గన్నవరంలో విమానాశ్రయం ఉండటంతో విఐపి మూమెంట్స్, వివిఐపి మూమెంట్స్ కొంత ప్రయాణికుల సెక్యూరిటీ కోసం కొంతమంది పోలీసు పోలీసులు ఇక్కడ ఉంచారని అన్నారు. గతంలో గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు కోటర్సు ఉండేవి అవి శిథిలావస్థలో చేరడంతో వాటిని పడగొట్టి వెల్ఫేర్ నుంచి నిధులు తీసుకుని షాపింగ్ కాంప్లెక్స్ వంటివి పోలీస్ శాఖకు కొంతమేరకు నిధులు వచ్చేటట్లు చూస్తామనారు. డీఎస్పీ, గన్నవరం సీఐ కనకరవు, ఎస్ఐలు పాల్గొన్నారు.

భారీ వాహనాలతో విద్యుత్ లైన్ మెన్ల దందా!

విశాలాంధ్ర-ఎ. కొండూరు : కొండపల్లి ల్యాంకో ప్రాజెక్ట్ నుండీ భారివాహనాలతో గుజరాత్‌కు తరలి వెళ్తున్న భారీ లోడ్‌తో వెళ్తున్న వాహనాలు విద్యుత్ లైన్ మెన్లుకు పండుగగా మారాయి. ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలంలోని రామచంద్రపురం గ్రామం మీదుగా వెళుతున్న భారీ వాహనాలకు అడ్డుగా ఉన్న గృహ వినియోగం ఉన్న విద్యుత్ సర్వీస్ లైన్లను విద్యుత్ లైన్మెన్లు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా భారీ వాహనాలు వచ్చే సమయంలో సర్వీసులన్నిటిని తొలగిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ భారీ వాహనాలు వచ్చే సమయంలో ఒక విద్యుత్తు లైన్ లే కాకుండా కేబుల్ టీవి కి సంబంధించిన వైర్లను బిఎస్ఎన్ఎల్ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ కూడా విద్యుత్ శాఖ లైన్మెన్లు భారీ వాహన కాంట్రాక్టర్ల దగ్గర ఐదు నుండి పదివేల రూపాయలు లంచంగా తీసుకొని వైర్లను అడ్డగోలుగా కట్ చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని పలువురు యువత తమ నిరసనలను గత రాత్రి భారీ వాహనాలు వచ్చిన సమయంలో వాహనాలకు ఎదురుగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న ఎ కొండూరు ఎస్సై ఆర్.అంకారావు సిబ్బందితో వచ్చి సమస్య ను త్వరతగిన పరీక్ష పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరి ట్రాఫిక్‌ను సడలించారు. ఈ భారీ వాహనాలు గ్రామము నుండి బయటకు వచ్చాక కనీసం కట్ చేసిన విద్యుత్ సర్వీసు లైన్లను మరల పునరుద్ధించడం లేదని అదేమని అడిగితే ఎవరికి వారే ఎవరి సర్వీసును వారే మరల పునర్దించుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు అయితే ఒక ఇంత సహనాన్ని విద్యుత్ శాఖ అధికారులు తీరును దియబడుతున్నారు సర్వీస్ తెగిన వైర్లను మరలా పునరుద్ధించాలంటే విద్యుత్తు లైన్ మేన్లు బహబడంగానే రూ 500 నుండి 1000 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులు తీరును ఎండ కొడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు రామచంద్రాపురం గ్రామానికి చెందిన లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో గ్రామస్తులు కోరుతున్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ప్రజల పొట్టకొట్టి పెద్దలకు దోచిపెట్టే
విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యుత్ రంగాన్ని అదాని వంటి కార్పొరేట్స్‌కు అప్పనంగా కట్టబెట్టి ప్రీపెయిడ్ రూపంలో ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుకోవా లనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వినాశకర విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వివిధ రూపాలలో విద్యుత్ చార్జీలను పెంచి మోయలేనంత ధరల భారాలను మోపి ప్రజలను ఇక్కట్ల పాల్జేసే విద్యుత్ సంస్కరణలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేయాలని సీపీఐ, సీపీఎంలతో పాటు 10 వామపక్ష పార్టీలిచ్చిన పిలుపులో భాగంగా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలిఫోన్ రంగంలో జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ఫోన్ కెన్షన్లు ఇస్తున్నట్లుగా విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటు పంపిణీలోకిఇ తెచ్చి కాకులను కొట్టి గ్రద్దలకు వేసిన చందంగా ప్రజల పొట్టకొట్టి గుత్త కోటేశ్వరుల బొక్కసాలు మరింత నింపి వారి నుంచి లాభాపేక్ష పొందాలనే లక్ష్యాలతో ప్రవేశపెడుతున్న విద్యుత్ సంస్కరణలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంస్కరణలు అమలు చేస్తే వ్యవసాయరంగం, గృహ వినయోగదారులు, కుటీర పరిశ్రమలు, వ్యాపారాలు కుదేలైపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వినాశకర సంస్కరణలను తక్షణమే రద్దు చేయకపోతే మరింత ఉధృతమైన ఉద్యమాలకు ప్రజలు సన్నద్ధం అవుతారని హెచ్చరించారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడం, సర్దుబాటు చార్జీలు, ఫిక్స్ చార్జీలు అంటూ రకరకాల పేర్లతో ప్రజలపై ధరల భారాలను మోపటం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జి.కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి, దూరు దావీదు, లింగాల చింతయ్య, ఎన్.వి.కృష్ణ ప్రసాద్, షేక్ సుభాని, మాణిక్యాల రావు, నాగరాజు, వీరభాబు, గుంజా నర్సమ్మ, గంజా భూలక్ష్మి, గుంజా వెంకాయమ్మ, బత్తుల లక్ష్మయ్య, గుంజా వెంకట్రావ్, షేక్ బడేమియా, గుంజా మంగమ్మ, గాదే పేతురు తదితరులు నాయకత్వం వహించారు.

విద్యుత్ చార్జీల పెరుగుదలకు భారీ మూల్యం తప్పదు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తే జగన్ వాటిని అమలు చేస్తూ ప్రజలపై పెనుభారం మోపుతున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ దోనేపూడి శంకర్ విమర్శించారు. సీపీఐ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట డిపో సెంటర్ వద్ద విద్యుత్ కార్యాలయం మరియు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్ బిల్లును తగలబెట్టారు. పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దోనెపూడి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ఆరు రకాల సర్ చార్జీలు విధిస్తూ ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచినందుకు ప్రజలు ఇబ్బందులు చవి చూస్తుంటే మూలివే నక్క తలమీద తాటికాయ పడ్డ చందం మాదిరిగా విద్యుత్ చార్జీలను మోత మూయిస్తున్నారని అన్నారు. వీటితోపాటు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలకు మరో ముప్పు రానున్నదని సామాన్యులను దోచుకుంటున్నారని, జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలను గుర్తించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వమని బతిమిలాడుకొని ప్రజల సహాయ సహకారాలతో పైకెక్కిన అతను అదే ప్రజలపై ఎక్కితొక్కుతున్నాడని ఘాటుగా విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతుందనే విషయాన్ని విస్మరించి అధికారంలో ఉన్నాను, నన్ను ఎవరు ఏమీ చేయలేరని భ్రమలో బతుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. విద్యుత్ అదనపు సుంకాలతో పేద మధ్యతరగతి కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని అన్నారు. పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ల దోపిడీ ప్రభుత్వాల అవినీతిని అరికడితే కరెంటు చార్జింగ్ తగ్గించవచ్చని తెలిపారు. సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ ప్రజలపై అదనపు కారాన్ని మోపుతూ ఉప్పు పప్పు దగ్గర నుంచి విద్యుత్ చార్జీల వరకు మూతమోగించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. ఛార్జిల పేరుతో ప్రజానీకానికి కసిని కోతని విధిస్తున్నారని

సీపీఐఎం కార్యదర్శి సోమోజు నాగమణి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మాశెట్టి రమేష్‌బాబు, మహ్మద్ అస్దుల్లా, షేక్ జానీ, శ్రీనివాసరావు, విజయరాణి, కిషోర్, సీపీఎం నాయకులు కోటా కృష్ణ, కాకరబోయిన లింగారావు, వెంకటేశ్వర్లు, వామపక్షాల నాయకులు సానుభూతిపరులు భారీగా పాల్గొన్నారు

విజయవాడ విద్యుత్ సౌదా వద్ద ..

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు కరెంటు చార్జీల పేరుతో బాదుడే బాదుడంటూ ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు భారాన్ని ఆరురకాల పద్ధతుల్లో ప్రజలపై

అదనపు భారం వేయటం దుర్మార్గమని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం పాలిటెక్నిక్ రోడ్‌లోని విద్యుత్ సౌదా వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో జి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఇద్దరు పోటీపడి ప్రజల మీద కరెంట్ చార్జీలు భారాలు వేస్తానే ఉన్నారని అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర రూ 400, పెట్రోలు రూ.70, అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ రూ.1200, పెట్రోలు రూ.110 చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ఒక పక్క భారాలు పెంచుతూ ఉంటే, మరొక పక్క రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి పన్నులు, చెత్త పన్నులు పెంచారని, ఇది చాలదన్నట్టు విద్యుత్తు సంస్కరణ పేరుతో కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై రుద్దుటం దుర్మార్గమన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలలో 7 దపాలుగా కరెంటు చార్జీలు పెంచి, ప్రజలపై భారాన్ని మోపారన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.9574 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పు చేసుకునేందుకు అనుమతులు ఇస్తుందని తెలిపారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కె.పొలారి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రామకృష్ణ, ఎస్‌యుసిఐ(సి) రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సుధీర్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కె.ఖాదర్ భాషా, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్నాలో మాట్లాడారు. ధర్నా అనంతరం విద్యుత్ సౌదా కార్యాలయంలో టెక్నికల్ డైరెక్టర్ జయభారత్ అధికారికి వామపక్ష నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, అప్పురుబోతు రాము, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, ఇజ్జాడ లక్ష్మి, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు పి పద్మ, సీపీఐ నాయకులు పడాల కనకారావు, పూసర్ల లక్ష్మణరావు, పగిడికత్తుల రాము, ఎస్.కె.సుభానీ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, చింతాడ పార్వతి, కొండేటి శ్రీనివాసరావు, దుర్గాసి రమణమ్మ, ప్రత్తిపాటి రాజు, మురుగేషన్ రాము, కంది ఆదినారాయణ, పాశం ఆంజనేయులు బి.శాంత, నీలాపు భాగ్యలక్ష్మి, లంక నాగమణి, సీపీఎం నాయకులు కె.శ్రీదేవి, బి.రమణ, బి.సత్తిబాబు, కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

వినియోగదారుల పాలిట పెను భారంగా మారిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల నాయకులు ధర్నా చేశారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఐ నాగుల్ మీరా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని అసమర్థ పాలన, లూటీలు దోపిడీలతో పేద ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం మోపాడని ఎద్దేవా చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి రూ.50 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజల మీద మోపి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడితే, తనయుడు జగన్మోహన్‌రెడ్డి ఈరోజు రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణను తీసుకువచ్చి బీజేపీకి దత్తపుత్రుడయ్యాడు, రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల ప్రోత్సాహకాలకు జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం 9,574 కోట్ల అప్పును ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. సీపీఎం నాయకులు పంతంగి శ్రీను మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల చివరికి సామాన్యుడు విద్యుత్ వినియోగనికి రాష్ట్ర ప్రభుత్వం దూరం చేస్తుందని రాష్ట్రంలో ఇప్పటికే పనులు భారాలు అధికంగా ఉండటం దీనికి తోడు విద్యుత్ చార్జీలను పెంచడం సరి అయిన దాని కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్‌కే సుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, పట్టణ సభ్యులు బత్తుల వెంకటేష్, పాలకుర్తి సునీల్, పల్లపు మురళి, ఎస్కే

మస్తాన్, అయినాల ముత్తయ్య, బాణాల అశోక్, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు ఎస్ కే రఫీ, రాంబాబు జీవ, రోశయ్య ,రవి. సిపిఎం నాయకులు పీ శ్రీను, ఎస్వీ భద్రం, ఆకుల రవి, ఇజ్రాయిల్, రమేష్, శివరామకృష్ణ, చింతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏకొండూరులో...

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన వాగ్దానాలు మరిచి ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద మధ్య తరగతి ప్రజల నడ్డివిరిచారని, పెంచిన చార్జీలు ఉపసంహరించాలని సీపీఐ మండల కార్యదర్శి మేకల దేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ. కొండూరు శుక్రవారం విద్యుత్ వినియోగదారులతో కలిచి కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెరిగిన చార్జిలకు వ్యతిరేకంగా ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఏఈకి ఇచ్చారు. ఈ సందర్భంగా దేవిడ్ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహనరెడ్డి తండ్రి ఆనాటి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలతో కలిచి ఉద్యమంలో పాల్గొని అప్పటి ప్రభుత్వాన్ని సాగనంపారని. అటువంటి నాయకుడు కొడుకుగా ప్రజలకు మేలుచేస్తారని నమ్మి ఓట్లు వేస్తె విద్యుత్ సంస్కరణల పేరుతో ఆరు రకాల పేర్లతో చార్జీలు వసూలు చేస్తున్నాడని, ఇదే కొనసాగితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని, ఎప్పటికైనా ప్రజల ఆగ్రహానికి గురికాక ముందే పెంచిన అన్నిరకాల చార్జిలను ఉపసంహరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నాయకులు పంబి మోహనరావు, బోడ రాములు, మేరుగు జయశ్రీ, జంగా యువరాజు, ఎమ్ సత్యనారాయణ(పెదబాబు), జే ప్రభాకర్, పి నిరోషా తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ భారాలు తగ్గించాలని పెనుగంచిప్రోలులో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఏఈ పూర్ణచంద్రరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రాహ్మం, సీపీఎం మండల కార్యదర్శి వి.గురవయ్య మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు చూడగానే కరెంట్ షాక్ కొట్టిందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావు, గడ్డం శ్రీనివాసరరావు, కటారపు కన్నయ్య, కొత్తపల్లి పుల్లయ్య, సీపీఎం నాయకులు దార నాగేశ్వరరావు, ధనమ్మ, పిడిమర్తి బాబు, అక్కులు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

1200 గ్రాముల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 1200గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు వివరాలను వెల్లడించారు. ఇబ్రహీపట్నంకు చెందిన సునీల్‌బాబుకు గంజాయి అలవాటు ఉంది. జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో అతని స్నేహితులు కరీముల్లా, మార్లీ, రెహమాన్, వుదులతో కలిసి అరకు ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి నగరంలోని చిన్న చిన్న పొట్లతో అమ్మకాలు చేస్తున్నారు. వారం రోజుల క్రితం కూడా వీరు అందరూ 10 కేజీల గంజాయి తీసుకువచ్చి పరిసర ప్రాంతాల్లో అధిక ధరకు అమ్మకాలు చేసి జల్సాలు చేశారు. చిట్టినగర్ రైల్వే అప్ యార్డ్ సమీపంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న సమయంలో పోలీసులు సునీల్‌బాబును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 1200గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కరీముల్లా, రహెమాన్, మార్లీ, వుదులు పరారీలో ఉన్నారు. యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సీఐ సుబ్రమణ్యం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్న సీపీ కాంతి రాణా శుక్రవారం ఉత్వర్వులు జారీ చేశారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కాంతి రాణా టాటా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో జూలై 1వతేదీన నుండి జూలై 30వతేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం 92 రోజులు పాటు నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయని పేర్కొన్నారు. నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన, ధర్నా కార్యక్రమాలును పోలీస్ ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని, నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారన్నారు.

మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా : ఏసీపీ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యక్రమాలు పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పశ్చిమ డివిజన్ ఏసీబీ కే హనుమంతరావు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గురువారం రాత్రి కొండపల్లి బి కాలనీలో ముస్లిం సమాధుల వద్ద కొండపల్లి, శాంతినగర్, ఇందిరమ్మ కాలనీకి చెందిన కుందేటి రాకేష్ గంజాయిని కలిగి ఉన్నాడని, ఎస్సై యు పాపారావు కు రాబడిన సమాచారం మేరకు, ఆ ప్రదేశానికి చేరుకొని సిబ్బంది సహాయంతో రాకేష్ ను పట్టుకుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచడం జరిగింది అని తెలిపారు. అయితే తనతో పాటు మరో ఐదుగురు కూడా గంజాయి ను కలిగి ఉన్నారని విచారణలో తేలిందని. తన స్నేహితుడు షేక్ కరీముల్లా తో కలసి విశాఖపట్నం దగ్గర్లో గల పాడేరు పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి సుమారు 12 కేజీల గంజాయి కొనుక్కొని విజయవాడకు తీసుకువచ్చినట్లు తేలిందని తెలిపారు. 4 కేజీల వరకు వీరి దగ్గర ఉంచుకొని మిగతా ఎనిమిది కేజీలు భవానిపురం కు చెందిన షేక్ బాజీ గోపి, ఇబ్రహీంపట్నం కు చెందిన షేక్ కమరుద్దీన్ కు ఇచ్చినట్లు తెలిపారు. వీరు తమ వద్ద ఉన్న రెండు కేజీల్లో ఇప్పటికే 700 గ్రాములు గంజాయి లో కొంత అమ్మినట్లు, కొంత ఉపయోగించినట్లు విచారణలో తేలిందని, మిగిలిన నిందితులను కూడా పట్టుకునే పనిలో తమ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇటువంటి కేసులలో దొరికిన నిందితులను అసలు వారికి ఎక్కడి నుంచి వస్తుందని చైన్ లింకును కూడా చేయిస్తున్నామని ఎవరిని వదిలిపెట్టి ప్రసక్తి లేదని తెలిపారు.

నేటి నుంచి శాకంబరీ ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి పండుగ శోభ సతరించుకుంది. జగతిని కాచే తల్లి మహోత్సవానికి వేళయింది. సోమవారం నుంచి ప్రారంభమై ఉత్సవాలను దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ పూజాలు చేసి పనులను ప్రారంభించారు. దుర్గగుడి ఆకుకూరలు, పండ్లు, కూరగాలలతో కళకళలాడుతోంది. కూరగాలు, ఆకుకూరలు, ఫలాలతో దుర్గమ్మ ఆలయంను అలంకరిస్తారు. మూడు రోజుల పాటు శాకంబరి ఉత్సవాల్లో అమ్మవారిని ఆకుకూరలు, పండ్లు కాయలు, ఫలాలతో అలంకరిస్తారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జూలై 1వ తేది శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించే శిబిరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జూలై 1వ తేది శనివారం నిర్వహించే శిబిరాలకు చేయవలసిన ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆయన క్యాంప్ కార్యాలయం నుండి ఎంపిడివోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డిప్యూటి తహశీల్దార్, తదితర శాఖాధికారులతో గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి నిర్వహించే జగనన్న సురక్ష శిబిరాలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 61 గ్రామ, వార్డు సచివాలయల పరిధిలో 42 శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటిలో నగర పాలక సంస్థ పరిధిలోని 4 వార్డు సచివాలయాలకు సంబంధించి ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సమస్యలను గుర్తించిన వారిని క్యాంపులకు తీసుకురావాలన్నారు. శిబిరాల వద్ద అర్హులైన వారికి సర్టిఫికెట్లును పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆధార్ నమోదు, సవరణలకు అవసరమైన ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్లును ప్రతీ శిబిరం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకుని వారికి అవసరమైన పత్రాలను పొందవచ్చని తెలిపారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి : ఏవో జోగేంద్ర ప్రసాద్

విశాలాంధ్ర-వీరులపాడు: 2022 ఖరీఫ్‌లో ప్రత్తి సాగు చేసిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ లబ్ధిదారుల ముసాయిదా జాబితా ఆయా సచివాలయాలు పరిధిలోని ఆర్బికే ల వద్ద రైతుల తనిఖీ నిమిత్తం ఉంచినట్లు ఏవో జోగేంద్ర ప్రసాద్ తెలిపారు. జాబితాలోని వివరాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 3 లోపు తెలియపరచాలని సూచించారు. జూలై 4 వ తేదీన తుది జాబితా సచివాలయాలు, ఆర్బికే ల వద్ద ఉంచుతామని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ భారత టాకీస్ ప్రాంతానికి చెందిన గంధసిరి పుల్లయ్య మద్యం సేవించి తరచూ ఇంటికి వస్తున్న క్రమంలో భార్య తో గొడవ పడుతూ ఉండడం చూడలేక కుమారుడైన పుల్లయ్య ను తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకునిఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

సినీ స్వర మాధుర్యం చిత్ర గీతాల గానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని,జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయ హాలులో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలకు సినీ సంగీత సాహిత్యాల మాధుర్యాన్ని అందిస్తూ సాగింది. కొండేటి శ్రీ దుర్గా నాగమణి,మాచిరాజు మీనాకుమారి,షబన,వి కామేశ్వరి,శ్యాంప్రసాద్,దేవిడ్ రాజు, వెంకట్, డాక్టర్ పి కృష్ణమూర్తి,శివశంకర్, డేనియల్,ఎం రాజు,కొండలరావు తదితరులు పలు చిత్రాలలోని ఘనాఘన సుందరా,ఊహలు గుసగుసలాడే, గంప నెత్తిన పెట్టి గట్టు మీద పోతుంటే,ముద్దబంతి పువ్వులో,ఎవరివో నీవెవరివో వంటి పాటలు హృద్యంగా పాడి వినిపించారు. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించారు. అతిథులుగా డాక్టర్ మారుతీ ప్రసన్న,శింగంశెట్టి చంద్రశేఖర్, గోళ్ళ నారాయణరావు, పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో వీఈఎస్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 5వ తేదిన నగరంలోని స్వేచ్ఛా గోరా సైన్స్ సెంటర్ నిర్వహించిన వివిధ పోటీల్లో వీపీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు అనేక విభాగాల్లో బహుమతుల పంటపండించారని పాఠశాల ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం జరిగింది. అలాగే జూన్ 24, 25, 26 తేదిలలో ఇస్కాన్ విజయవాడ రథయాత్ర సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పీత్యం, సంగీతం, కథా రచన, కథ చెప్పటం, క్రాఫ్ట్, చిత్రలేఖనం, వక్తృత పోటీలలో తమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారని చెప్పారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపల్ రోజ్‌మేరీ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దావా నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి
మైలవరం కోర్టు
O.S.No: 105/2021

బిట్వీన్ :
పెరుమాళ్ళ శ్రీనివాసరావు - వాది
మరియు
అంబటి కృష్ణారెడ్డి S/o. స్వామిరెడ్డి హిందు, వయస్సు 50 సంవత్సరాలు డోర్ నెం: 3-177/2, వెల్వడం, మైలవరం, మండలం ఎన్టీఆర్ జిల్లా. - ప్రతివాది

పై కోర్టు నందు మీ యొక్క హాజరు నిమిత్తం ది: 05-9-2023 వ తేదీన వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10.30ని॥లకు మీరు గాని మీ తరవున న్యాయవాది గారు గాని హాజరై సమాధానం తెలువగలరు, లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 05-9-2023
// బై కోర్టు ఆర్డర్//

వి.టి.కిషోర్, అడ్వకేట్
డోర్ నెం : 14-76, మైలవరం,
ఎన్టీఆర్ జిల్లా 521230
సెల్ : 9948084821
మైలవరం
30-6-23

నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి
మైలవరం కోర్టు
EP No: 96/2011 In O.S.No: 212/2009

బిట్వీన్ :
కేతేపల్లి సాంబశివరావు (డైడ్) మరియు ఇతరులు - DHrs
మరియు
కానూరి సునీల (డైడ్) మరియు ఇతరులు - JDRs
JDR No:4 కానూరి నాగజ్యోతి D/o. నాగేశ్వరరావు, ప్రమీలరెసిడెన్సీ, మైలవరం -521230.

పై నెంబరు పిటిషన్ నందు మీ యొక్క హాజరు నిమిత్తం ది.11-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10.30ని॥లకు మీరుగాని మీ తరవున న్యాయవాది గారు గాని హాజరై మీ అభ్యంతరములను తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 11-07-2023
// బై కోర్టు ఆర్డర్//

వి.టి.కిషోర్, అడ్వకేట్
డోర్ నెం : 14-76, మైలవరం,
ఎన్టీఆర్ జిల్లా 521230
సెల్ : 9948084821
మైలవరం
30-6-23

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
RELIGARE HOME LOANS
ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్ రిజిస్టర్డ్ ఆఫీస్ : పి-1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019.
ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్ సెంట్రల్ ఆఫీస్ : ఎ-3/4/5, క్లబ్-125, టవర్ బి, 2వ అంతస్తు, సెక్టార్-125, నోయిడా-201301
CIN No: U74899DL1993PLC054259 & website: www.religarehomeloans.com

స్వాధీనత ప్రకటన [(అనుబంధం-4) నిబంధన 8(1)]

బ్యాంకింగ్‌యేతర ఫైనాన్స్ కంపెనీ(పూర్తి స్థాయిలో రిజర్వు బ్యాంకు ఆమోదం పొందినది) అయిన రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్., (ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 (54 ఆఫ్ 2002) నిబంధనల కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి (1) సత్యనారాయణ రామిశెట్టి తండ్రి వెంకటేశ్వరరావు, ఆర్/ఓ. హెచ్.నం. నం.10-126, ఆర్.ఎస్. నం. 143/2, గంపలగూడెం, పంచాయతీ కార్యాలయం దగ్గర, కృష్ణా జిల్లా విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520001, మరియు ఎం/ఎస్. ప్యారడైజ్ రెస్టారెంట్, డి. నం.1-197/బి, వైన్ షాప్ పక్కన, మధిర రోడ్, కోటమూల, గంపలగూడెం, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520001 వద్ద కూడా. మొబైల్ నం.:- +91-8885255612 (2) పద్మావతి రామిశెట్టి, భర్త సత్యనారాయణ రామిశెట్టి ఆర్/ఓ. హెచ్.నం. నం.10-126, ఆర్.ఎస్. నం. 143/2, గంపలగూడెం, పంచాయతీ కార్యాలయం దగ్గర, కృష్ణా జిల్లా విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520001, ("రుణగ్రహీత") & (సహ రుణగ్రహీత) లకు 12.08.2021 నుంచి వడ్డీతో పాటు రూ. 1,605, 431.21/- (పదహారు లక్షల ఐదు వేల నాలుగువందల ముప్పై ఒక్క రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) లను ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ తేదీ:12.08.2021న డిమాండ్ నోటీసు జారీ చేయ డమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)నిబంధనలు, నిబంధన 8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు తేదీ : జూన్ 23, 2023 న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా 12.08.2021 నాటికి రూ. 1,605,431.21/- (పదహారు లక్షల ఐదు వేల నాలుగువందల ముప్పై ఒక్క రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) మరియు వడ్డీ దానిపై ఇతర చార్జీల కొరకు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. చట్టం యొక్క సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లను కోరడమైనది.
హామీగా పెట్టిన ఆస్తుల విక్రయం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీగా ముందుగా రుణగ్రహీత ఏ సమయంలోనైనా అన్ని వ్యయాలు, చార్జీలు మరియు వెచ్చించిన ఖర్చులతో కలిసి "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" యొక్క బకాయిలను చెల్లించినట్లయితే "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" ద్వారా హామీగాపెట్టిన ఆస్తుల బదిలీ లేదా విక్రయం చేయబడదు. మరియు హామీగా పెట్టిన ఆస్తుల బదిలీ లేదా విక్రయం కొరకు తదుపరి చర్య తీసుకోబడదు.

స్థిర ఆస్తి వివరాలు ఈ కింది విధంగా : - ఆస్తి షెడ్యూలు:
ఆంధ్రప్రదేశ్-520001, కృష్ణా జిల్లా, తిరువూరు సబ్-రిజిస్ట్రీ, గంపలగూడెం మండలం, గంపలగూడెం రెవిన్యూ గ్రామం యొక్క ఆర్.ఎస్.నం. 143/2 లో గంపలగూడెం గ్రామ పంచాయితీ డి.నం. 10-126 ఆధారంగా ఉన్న ఆర్.సి. భవనం మరియు 532 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి భవనం సహా 750.2 చదరపు గజాలు లేదా 627.17 చదరపు మీటర్లకు సమానమైన ఎసి 0.24 సెంట్లు నుండి 0.15.1/2 విస్తీర్ణపు కొలత ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్డు, పడమర: కటారు రాధాకృష్ణ స్థలం, ఉత్తరం: పెదగొండ్ల వెంకట్రామయ్య స్థలం మరియు భవనం, దక్షిణం: గ్రామ పంచాయితీ రోడ్డు.

ప్రదేశము : విజయవాడ
తేదీ : 27.06.2023
అధీకృత అధికారి,
ఎం/ఎస్. రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

జూనియర్ న్యాయవాదులు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-తిరువూరు: వైఎస్సార్ లా నేస్తం కింద తమకు ప్రభుత్వం స్టయిఫండ్ మంజూరు చేసినందుకు తిరువూరు కోర్టులోని జూనియర్ న్యాయవాదులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం కోర్టు వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులైన న్యాయవా దులు సీఎం ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ హర్షం వ్యక్తంచేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో ఏపీ ప్రభుత్వం కొత్తగా న్యాయవాది వృత్తి చేపట్టిన వారిని ప్రోత్సహిస్తూ లా నేస్తం ఆర్థిక సాయాన్ని అందించడం హర్షణీయమని సీనియర్ న్యాయవాదులు మాకరాజు రాంమోహన్ రాజు, రేగళ్ళ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

15, 16 తేదీల్లో ప్రైమ్ డే తిరిగొచ్చిన అమేజాన్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రైమ్ డే 2023తో అమేజాన్ ఇండియా తమ వార్షిక రెండు రోజుల సంబరం 'డిస్కవర్ జాయ్'తో మళ్లీ వచ్చింది. జూలై 15 ఉదయం 12:00 గంటలు నుండి ఆరంభించి జూలై 16 వరకు కొనసాగే, ప్రైమ్ డే ఏడవ ఎడిషన్ రెండు రోజుల గొప్ప డీల్స్, ఆదాలు, బ్లాక్ బస్టర్ వినోదం, కొత్త ఆవిష్కరణలు, ఇంకా ఎన్నో వాటిని, ఇంతకు ముందు కంటే పెద్దగా, మెరుగ్గా తెచ్చింది. ఈ ప్రైమ్ డే నాడు, ప్రైమ్ సభ్యులు హాయిగా కూర్చుని, ప్రశాంతంగా, అన్ని బ్లాక్ బస్టర్ వినోదాన్ని ఆనందించవచ్చు. రెండు రోజుల షాపింగ్ కార్యక్రమంతో తమ సంతృప్తి మేరకు షాపింగ్ చేయవచ్చని అమేజాన్ ఇండియా ప్రైమ్, డెలివరీ ఎక్స్ పీరియెన్ డైరెక్టర్ పేర్కొన్నారు.

ప్యాక్ చేయబడ్డ తాగునీటి ప్రచారం చేస్తున్న రాయల్ ఛాలెంజ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాయల్ ఛాలెంజ్ ప్యాక్ చేయబడ్డ తాగునీటి ఈ ప్రచారంతో, దాని సామాజిక నిమగ్నతతో మద్యం యొక్క హానికర వాడకాన్ని తగ్గించడానికి, నివారించడానికి క్రియాశీలక పాత్రను పోషిస్తోంది. ఇదిలా ఉండగా సరైన ఆలోచనా ధోరణితో తాగడంపై వాహనం నడపడం మీద అవగాహన, సామాజిక సందర్భాలలో వ్యక్తులను జలీకరణతో ఉండమని కూడా ప్రోత్సహిస్తోందని డియాగో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ అండ్ పోర్ట్‌ఫోలియో హెడ్ రుచిరా జైట్లీ పేర్కొన్నారు.

కండెన్సర్ మైక్రోఫోన్‌ను విడుదల చేసిన సోనీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రొఫెషనల్ సౌండ్ ఇంజనీర్లు, సంగీత సృష్టికర్తల కోసం రూపొందించిన ఎండీఆర్-ఎంవీ1 రిఫరెన్స్ మానిటర్ హెడ్‌ఫోన్‌లను సోనీ ప్రకటించింది. ఈ హెడ్‌ఫోన్‌లు సౌండ్ క్వాలిటీని దీర్ఘకాలం ఉండే మన్నిక, విశ్వసనీయతతో మిళితం చేస్తాయి. వారి ఓపెన్ బ్యాక్ డిజైన్ విస్తృత సౌండ్ ఫీల్డ్ యొక్క ఖచ్చితమైన పునరుత్పత్తిని అనుమతిస్తుంది. సంపూర్ణమైన రియాలిటీ ఆడియో, అలాగే హై-రిజల్యూషన్ సామర్థ్యంతో కూడిన స్టీరియో సౌండ్ వంటి లీనమయ్యే ప్రాదేశిక ధ్వనిని కలపడానికి, మాస్టరింగ్ చేయడానికి వాటిని తగిన ఎంపికగా చేస్తుంది. హోమ్ స్టూడియోల కోసం కొత్త మైక్రోఫోన్‌ను సైతం సోనీ ప్రకటించింది. సి-80, స్వర, వాయిస్ రికార్డింగ్, ఇన్‌స్ట్రుమెంటల్ రికార్డింగ్, వ్లాగింగ్, వెబ్‌కాస్టింగ్, పోడ్‌కాస్టింగ్ కోసం యూని-డైరెక్షనల్ కండెన్సర్ మైక్రోఫోన్ అనువైనది. ఈ కొత్త ఉత్పత్తి సోనీ సి-800జి, సి-100 మైక్రోఫోన్‌ల సాంకేతికతను వారసత్వంగా పొందుతుంది. దీని వలన అధిక నాణ్యత గల ధ్వని మరింతగా అందుబాటులో ఉంటుంది.

సబ్సిడీతో విభిన్న ప్రతిభావంతులకు వాహనాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు 100 శాతం సబ్సిడీపై వాహనాలను పంపిణీ చేశారు. శుక్రవారం వై.యస్.ఆర్ పార్టీ కార్యాలయం ఆవరణలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వైయోవృద్ధుల సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో 11 మందికి ఒకొక్కరికి 1లక్ష 3 వేల రూపాయల విలువ గల వాహనాన్ని పూర్తి సబ్సిడీతో అందచేశారు. సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా చైర్మన్ ముంతాజ్ పటాన్, కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, వార్డు సభ్యులు బీసాబత్తిన వంశీ, లంకమ్మ అమ్మవారి దేవస్థాన చైర్మన్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి రామదాసు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతుల బంధువులు, తదితులు పాల్గొన్నారు.

పేదల అవసరాలు తీర్చటమే లయన్స్ ధ్యేయం

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదల అవసరాలు గుర్తించి వాటిని తీర్చటమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని కృష్ణా డిస్ట్రిక్ట్ లయన్స్ గవర్నర్ దామెర్ల శ్రీశాంతి తెలిపారు. చల్లపల్లి లయన్సు క్లబ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటరులో శుక్రవారం 100 మంది ఆటోడ్రైవర్లకు యూనిఫాం క్లాత్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ శ్రీశాంతి మాట్లాడుతూ, చల్లపల్లి వీఆర్కే నగర్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరోనా తర్వాత ఎంతోమందిని ఆదుకున్నట్లు చెప్పారు. కృష్ణాజిల్లాలో 3800 మంది లయన్స్ క్లబ్ సభ్యులు నిరంతరం ప్రజలకు సేవచేయటంలో ముందుంటారని తెలిపారు. చల్లపల్లి సీఐ, ఎస్‌ఐలతో కలిసి ఆటో కార్మికులకు యూనిఫాం క్లాత్ను అందచేశారు. అతిధులుగా పాల్గొన్న చల్లపల్లి సీఐ బి. భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ సిహెచ్, చిన్నబాబులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. క్లబ్ అధ్యక్షుడు ఏఎస్ఆర్కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు నర్రా సాయిబాబు, ముమ్మనేని నాని, టి.సాంబశివరావు, ఎన్డీఏ భాషా, కొల్లిపర మధు, కోసూరు శివాజీ, అన్నవరపు పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక నాగవరప్పాడు వద్ద గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకంబరీ ఉత్సవాలు అత్యంత వైభవంగా శుక్రారం జరిగాయి. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శ్రీ శాకంబరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఆషాడ సారె సమర్పించి, మహిళా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ శాకంబరీ దేవి అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంబరి ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలియచేశారు. కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం పులిగడ్డ ఆక్విడేట్ సమీపంలో గల ఎల్.ఎఫ్.ఆర్ నుండి సాగు, త్రాగు నీటిని దిగువ మండలాలైన అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాలకు నీటిని విడుదల చేశారు. ముందుగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయలు సమర్పించి, కర్పూర హారతులు ఇచ్చి, చీర, సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగు నీటిని అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని గడిచిన 4 సంవత్సరాలు జులై నెల 10 వ తేదిన సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ సంవత్సరం రైతులకు ముందుగా సాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో జూన్ నెల ఆఖరికే విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులకు అన్నీ రకాలుగా ఆదుకుంటూ రైతు ప్రభుత్వంగా పేరొందిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. దిగువ మండలాలలో బి.పి.టి విత్తనాలను రైతులు సాగు చేయడం జరుగుతుందని ఈ విత్తనాలను నారుమడులు లేతలో వేయడం రైతులకు ఆనవాహితి అని అదికూడా తెలవని ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలు రైతులు, ప్రజలు ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలు అర్థం పర్థం లేకుండా ఉన్నాయని వారు చేస్తున్న విమర్శలు రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం కాయమని సింహాద్రి జోష్యం చెప్పారు. రైతు పండించిన పంటకు సక్రమైన గిట్టుబాటు ధర కల్పించి రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతు అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన తోక పత్రికలు, తోక మీడియా, టివి ఛానల్ ప్రతినిధులు పనిచేస్తున్నారని విమర్శలు కూడా ఎక్కువగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు ఇ.ఇ కృష్ణారావు, డి.ఒ ఆర్.రవికిరణ్, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, ఇరిగేషన్ సిబ్బంది, వైసిపి నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి, పన్నులు వసూళ్లపై దృష్టి కేంద్రీకరించాలి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 4, 5 డివిజన్లలో నెల్సన్ మండేలా పార్కు, ఎల్ఐసీ కాలనీ, అరుళ్‌నగర్, కమ్యూనిటీ హాల్ వార్డు సచివాలయాలను కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్తిపన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగంగా చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ళ లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలన్నారు. జగనన్న కాలనీ లే అవుట్లు నిర్మాణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక 4వ డివిజన్ నెల్సన్ మండేలా పార్కు ఎస్ఐసీ కాలనీ సమీపంలో శనివారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరువయ్యేలా ప్రతి సచివాలయం సెక్రెటరీ కృషి చెయ్యాలని కమిషనర్ సూచించారు. అనంతరం 4, 5 డివిజన్లలో నెల్సన్ మండేలా పార్కు, ఎల్ఐసీ కాలనీ, అరుళ్‌నగర్ పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అండర్ గ్రౌండ్ డ్రెయినేజి, ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగు నీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంలో ఆయా మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్స్‌లో సిల్ట్ తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపధికన చేపట్టి మురుగు నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదలకు అవరోధకరంగా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి డ్రెయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్-3, ఎం.కృష్ణ, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సుధా ప్రవీణ్ శుక్రవారం విలేకరులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. రెండు టీములు తో కొనసాగే ఈ కార్యక్రమాలలో ఒక టీం కి ఎంపీడీవో తో పాటు డిప్యూటీ తాసిల్దార్ గోపాలరావు, పి ఆర్ ఏ ఏ బి రామారావు, రెండవ టీం లో తాసిల్దార్ తో పాటు ఈవోపిఆర్డి వీర్ల సీతారామరాజు, మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ కొనసాగుతారు. గ్రామంలో క్యాంప్ నిర్వహణకు వారం రోజులు ముందుగా జగనన్న సురక్ష యాప్ ఓపెన్ అవుతుందని ఆ గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన 11 అంశాలపై వాలంటీర్లు తిరిగి వివరాలు సేకరిస్తారని వీటికి సంబంధించిన ధృవపత్రాలు గ్రామంలో క్యాంపు నిర్వహించే రోజున లబ్ధిదారులకు అంద చేస్తామని అధికారులు పేర్కొన్నారు. జులై1న మొవ్వ-2 సచివాలయంలో క్యాంపుకు శ్రీకారం చుడతారు. ఈ సచివాలయంలో రెండు బృందాల అధికారులు పాల్గొంటారు.. జులై4న పెదపూడి, అయ్యంకిలలో,6 భట్ల పెనుమర్రు,7న వేములమడ, 8న మంత్రి పాలెం 12న చినముత్తేవి, 13న కాజ-1, 14న కోసూరు, 15న కాజ-2, 18న పెదముత్తేవి, 19న కూచిపూడి, 20న మొవ్వ-1, 21న నిడుమోలు, 25న పెడసనగల్లు సచివాలయాలలో సభలు నిర్వహిస్తారు. క్యాంపుల సందర్భంగా వాలంటీర్లు ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రభుత్వం కేటాయించిన 11 అంశాలలో తమకు అవసరమైన ధ్రువపత్రాలకు సంబంధించి వివరాలు అందజేసి సర్టిఫికెట్లు పొందడానికి సహకరించవలసిందిగా సూచించారు.

జగనన్న సురక్ష ప్రారంభించిన సర్పంచ్ జ్యోతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్ల పాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్న సురక్ష" కార్యక్రమ%శీ% అనిగండ్లపాడు గ్రామ సచివాలయం 2 పరిధిలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సూచనలతో సర్వే కార్యక్రమంశుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.జ్యోతి బ్రాహ్మం ,సోసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు , వై సి పి.సీనియర్ నాయకులు కొత్తపల్లి పెంట్టయ్య , దోసపాటి దానయ్య ,వార్డ్ నెంబర్ల్ చింత నిర్మలరావు ,దోసపాటి ప్రసాద్ ,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దాసరి మెహన్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు ఘనసన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడే మోటార్ల చోరీలతో ఆందోళనకు గురవుతున్న రైతులకు భరోసానిస్తూ చోరీ కేసులను చేధించి 72మోటార్ల రికవరీని సాధించిన చల్లపల్లి పోలీసు అధికారులను రైతులు ఘనంగా సన్మానించుకున్నారు. వక్కలగడ్డ పిఎసిఎస్ ఆవరణలో చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన పలు గ్రామాల రైతు పెద్దలు, రైతులు సమావేశమై చల్లపల్లి సీఐ బి. భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు, పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మోటార్ల చోరీలతో ఆందోళన చెందుతున్న రైతుల కళ్లల్లో సంతోషం తీసుకువచ్చారనీ, కేసు చేధించిన చల్లపల్లి ఎస్ఐచిన్నబాబును అభినందించారు. సొసైటీ ఛైర్పర్సన్ హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, చిన్న కళ్లేపల్లి సర్పంచ్ గుత్తికొండ రామారావు, వక్కలగడ్డ, యార్లగడ్డ సర్పంచులు వల్లూరు ఉమా, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి, అట్లూరి వెంకటేశ్వరరావు, హనుమానుల సాయిబాబు, నిమ్మగడ్డ మధు, మల్లు పెద్ది బోసు, దాసి సీతారామరాజు, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, మల్లు పెద్ది రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు కాగిత ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కృత్తివెన్ను, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భార్యా భర్తలకు పెడన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. 216 జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎండపల్లి గ్రామానికి చెందిన పిన్నెంటి త్రిమూర్తులు సీతామహాలక్ష్మిలు తీవ్ర గాయాల పాలైన విషయం తెలిసిందే. శుక్రవారం కాగిత యండపల్లి గ్రామంలో బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో కూడా వారి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చినగొల్లపాలెంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు, కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నాగిడి చెన్నకేశవరావు, బెజవాడ జనార్ధన్, నడకుదిటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి వర్ల కుమార్ రాజా పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మహేశ్వరపురం గ్రామంలో పేరం సోమయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు కలపాల కిషోర్, గుండపునేని శ్రీనివాసరావు (స్వామి), గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరంకి శ్రీనివాసరావు లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించినట్లు కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర- నందిగామ: మహిళల ఆర్థిక స్వయం సమృద్ధే లక్ష్యంగా జగనన్న మహిళా మార్ట్ లు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.జగనన్న పాలనలో సుస్థిర జీవనోపాదుల కల్పన . నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో మాట్లాడి, మార్కెట్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కోసం పూర్తిగా డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలే యజ మానులుగా తీర్చిదిద్దిన జగనన్న ఆసరా మహిళా మార్ట్ లు అర్బన్ మార్కెట్ ల ఏర్పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యమైందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత అందజేసి వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా చిన్న పట్టణాల్లో మహిళా సాధికారతకు భరోసా కల్పించేందుకు మహిళా మార్ట్‌లు దోహదపడతాయన్నారు. మార్కెట్ ఏర్పాటుకు అవసమైన సరుకుల సరఫరా కోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకునేందుకు మెప్మా, వెలుగు శాఖలు సహకరిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను మహిళలు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బయటి మార్కెట్ల కంటే తక్కువ ధరకు మెప్మా అర్బన్ మార్కెట్ లో వస్తువులు అందుబాటులో ఉంచటం ద్వారా ప్రజల ఆదరణ పొంది అది మరింత అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, పట్టణ పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, సముద్రాల మధు, ఉలవలపూడి నరేంద్ర, మెప్మా సివో సత్యవతి మరియు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు .

పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ



విశాలాంధ్ర- కంచికచర్ల: మండల పరిధిలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ప్రధమంగా ఇంద్ర కాలనీలోని మండల ప్రైమరీ పాఠశాలను సందర్శించి పిల్లల హాజరు వివరాలు తెలుసుకున్నారు. తదుపరి డివిఆర్ కాలనీ నందు అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి పాఠశాల యొక్క స్థితిగతులు తెలుసుకున్నారు. అక్కడనుండి గొట్టుముక్కల ఎస్సీ కాలనీ నందు పాఠశాలకు చేరుకుని విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. విద్యార్థుల హాజరు మెరుగుపడాలని ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆయన తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లు పరిశీలించి ప్రతి పిల్లవాడికి కిట్లు అందేలా చూడాలని ఆయన అన్నారు. నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి హాజరు రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.